# యూరప్ ఖండం

1. యూరప్ ఖండం ఉనికి?

జ. (35° - 72° ఉత్తర అక్షాంశాలు, 10° పశ్చిమ రేఖాంశం నుంచి – 60° తూర్పు రేఖాంశం వరకు)

2. యూరప్ ఖండం విస్తీర్ణం?

జ. 10,180,000 చ.కి.మీ. (ప్రపంచంలో రెండో చిన్న ఖండం)

3. యూరప్ ఖండం సరిహద్దులు:

జ. ఉత్తరం – ఆర్కిటిక్ సముద్రం, దక్షిణం – మధ్యధరా సముద్రం, నల్ల సముద్రం

తూర్పు – యూరల్ పర్వతాలు, పశ్చిమం – అట్లాంటిక్ మహాసముద్రం

4. యూరప్ ఖండంలో ఎత్తైన శిఖరం?

జ. బ్లాంక్ (ఫ్రాన్స్‌లో ఉంది)

5. ప్రపంచ విస్తీర్ణంలో యూరప్ ఖండం విస్తీర్ణం ఎంత శాతం?

జ. 6.8 శాతం

6. ప్రపంచ జనాభాలో యూరప్ ఖండపు జనాభా శాతం?

జ. 11 శాతం

7. 0° రేఖాంశం (గ్రీనిచ్ రేఖ) ఏ నగరం గుండా వెళుతుంది?

జ. లండన్

8. యూరప్ ఖండంలో విస్తీర్ణంలోను, జనాభాలోను పెద్ద దేశం?

జ. రష్యా

9. యూరప్ ఖండంలో విస్తీర్ణంలోను, జనాభాలోను చిన్న దేశం?

జ. వాటికన్ సిటీ

10. యూరప్‌ను ఆఫ్రికా నుంచి వేరు చేసేది?

జ. మధ్యధరా సముద్రం

11. యూరప్ ఖండాన్ని ఆసియాతో వేరు చేసేది?

జ. యూరల్ పర్వతాలు, కాకసస్ పర్వతాలు

12. 'ఫయోర్డ్'లు అంటే?

జ. హిమాని నదాల కోత వల్ల ఏర్పడిన లోయలు

13. బాల్టిక్ షీల్డ్ ప్రాంతం ఎక్కడ ఉంది?

జ. బాల్టిక్ సముద్రం చుట్టూ

14. 'రష్యా ప్లాట్‌ఫాం'గా పిలిచే మైదానం ఐరోపా ఖండంలో ఏ వైపున ఉంది?

జ. తూర్పు

15. కెలడోనియా పర్వతాలు ఏ దేశాల్లో విస్తరించి ఉన్నాయి?

జ. నార్వే, స్వీడన్, గ్రేట్ బ్రిటన్

16. ఫ్రాన్స్ దేశంలోని పర్వతాలు?

జ. జురా, మాసిఫ్, వాస్‌జెస్

17. బ్లాక్ ఫారెస్ట్ పర్వతాలు, యూరల్ పర్వతాలు ఏ దేశంలో ఉన్నాయి?

జ. జర్మనీ

18. స్పెయిన్‌లోని పర్వతాలు?

జ. పైరనీస్, సయెరా, నెవెడా

19. కాకసస్ పర్వతాలు ఏ దేశంలో ఉన్నాయి?

జ. రష్యా

20. 'పిరనీస్' అనేవి ఏ దేశాల మధ్య సహజ సరిహద్దులుగా ఏర్పడిన పర్వతాలు?

జ. ఫ్రాన్స్, స్పెయిన్

21. ఐరోపాలో చాలా నదులు జన్మిస్తున్న ప్రదేశం?

జ. ఆల్ప్స్ పర్వతాలు

22. ఐరోపాలో అతి పొడవైన నది?

జ. ఓల్గా

23. అంతర్జాతీయ నదిగా పేరు గాంచిన 'డాన్యూబ్' ఎన్ని దేశాల గుండా ప్రవహిస్తోంది?

జ. ఏడు

24. ఐరోపాలో ప్రవహించే నదులు – దేశాలు.

జ.

| నదులు | | దేశాలు |
|---|---|---|
| నైపర్, నీస్టర్, డాన్ | – | రష్యా |
| రైన్, ఎల్బ్, ఓడర్ | – | జర్మనీ |
| విస్టులా | – | పోలండ్ |

SAKSHI

సెయిన్, లోయర్, గరోన్, రోన్ – ఫ్రాన్స్
థేమ్స్ – ఇంగ్లండ్
పో – ఇటలీ

25. ఐరోపా ఖండం తూర్పు భాగంలో ఏ రకమైన శీతోష్ణస్థితి ఉంది?
జ. ఖండాంతర్గత

26. అట్లాంటిక్ మహాసముద్రంలో ఏర్పడే తుఫానుల వల్ల వర్షం పొందే ప్రాంతం?
జ. పశ్చిమ యూరప్

27. యూరప్ ఖండం ఏ శీతోష్ణమండలంలో ఉంది?
జ. ఉత్తర సమశీతోష్ణ మండలం

28. యూరప్‌లో సముద్ర ప్రభావ శీతోష్ణస్థితి ఉన్న ప్రాంతం?
జ. పోర్చుగల్ నుంచి నార్వే వరకు

29. యూరప్ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసేవి?
జ. అట్లాంటిక్ అగాధ ప్రవాహాలు

30. యూరప్‌లో ఉన్నత అక్షాంశ ప్రాంతాల్లో ఏ రకమైన వర్షపాతం కురుస్తుంది?
జ. పర్వతీయ వర్షపాతం

31. 'టైగా'లోని శృంగార అరణ్యాల్లో పెరిగే మొక్కలు?
జ. స్ప్రూస్, లార్చ్, ఫర్, బిర్చ్

32. యుక్రైన్ పశ్చిమ ప్రాంతం నుంచి కాస్పియన్ సముద్రం వరకు విస్తరించిన అడవులు?
జ. స్టెప్పీలు

33. యూరప్‌లో అత్యధిక, అత్యల్ప అటవీ ప్రాంతాలు ఉన్న దేశాలు?
జ. ఫిన్‌లాండ్ – 77%, ఐస్‌లాండ్ – 1%

34. ప్రపంచ జనాభాలో ఎంత భాగం ఐరోపాలో ఉన్నారు?
జ. 1/5వ వంతు

35. ఐరోపా ఖండపు జనసాంద్రత?
జ. 101

36. ఐరోపాలో వివిధ ప్రాంతాల్లో జనసాంద్రత?

జ. పశ్చిమ ఐరోపా – 162 దక్షిణ ఐరోపా – 114

తూర్పు ఐరోపా – 105 ఉత్తర ఐరోపా – 14

37. ఐరోపాలో అత్యధిక జనసాంద్రత ఉన్న దేశం?

జ. నెదర్లాండ్స్ – 393

38. ఐరోపాలో అత్యల్ప జనసాంద్రత ఉన్న దేశం?

జ. ఐస్‌లాండ్ – 2.7

39. యూరప్‌లోని వివిధ దేశాలకు ఉన్న అన్వర్థ నామాలు?

జ. a) రోమ్ – శాశ్వత నగరం, సప్త పర్వతాల నగరం

b) బెల్జియం – యూరప్ యుద్ధ రంగం

c) కెంట్ (ఇంగ్లండ్) – ఇంగ్లండ్ దేశపు ఉద్యానవనం

d) అబర్డీన్ (స్కాట్లండ్) – నల్లరాయి నగరం

e) ఫిన్‌లాండ్ – వేయి సరస్సుల దేశం

f) నార్వే – అర్ధరాత్రి సూర్యుని దేశం

g) స్కాట్లండ్ (ఇంగ్లండ్) – రొట్టెల దేశం

h) స్విట్జర్లాండ్ – యూరప్ క్రీడా మైదానం

i) వెనీస్ (ఇటలీ) – ఎండిరియాటిక్ మహారాణి

j) స్టాక్‌హోం (స్వీడన్) – ఉత్తర ప్రాంతపు వెనీస్

40. యూరప్ ఖండపు దేశాలు – రాజధానులు.

జ.

| | దేశం | రాజధాని | దేశం | రాజధాని |
|---|---|---|---|---|
| 1. | ఆస్ట్రియా | – వియన్నా | 2. బెల్జియం | – బ్రసెల్స్ |
| 3. | బల్గేరియా | – సోఫియా | 4. జెక్ | – ప్రేగ్ |
| 5. | డెన్మార్క్ | – కోపెన్‌హాగెన్ | 6. జర్మనీ | – బెర్లిన్ |
| 7. | ఫిన్‌లాండ్ | – హెల్సింకి | 8. ఫ్రాన్స్ | – పారిస్ |
| 9. | గ్రీసు | – ఏథెన్స్ | 10. హంగరీ | – బుడాపెస్ట్ |
| 11. | ఐర్లాండ్ | – డబ్లిన్ | 12. ఇటలీ | – రోమ్ |
| 13. | నెదర్లాండ్స్ | – ది హేగ్ | 14. నార్వే | – అస్లో |
| 15. | పోలాండ్ | – వార్సా | 16. పోర్చుగల్ | – లిస్బన్ |
| 17. | రుమేనియా | – బుఖారెస్ట్ | 18. స్పెయిన్ | – మాడ్రిడ్ |

19. స్వీడన్ – స్టాక్‌హోం
20. స్విట్జర్లాండ్ – బెర్న్
21. యునైటెడ్ కింగ్‌డమ్ – లండన్
22. యుగోస్లోవియా – బెల్‌గ్రేడ్
23. గ్రీస్ – ఏథెన్స్
24. రుమేనియా – బుఖారెస్ట్

41. యూరప్ అవలంబిస్తున్న వ్యవసాయ పద్ధతి?
జ. మిశ్రమ వ్యవసాయం

42. గోధుమ పంటకు అనుకూలమైన శీతోష్ణస్థితి?
జ. మధ్యధరా శీతోష్ణస్థితి

43. 'రై' ధాన్యం నుంచి వేటిని తయారుచేస్తారు?
జ. రొట్టెలు, మద్యం

44. ఆలివ్ నూనెను దేనికి ఉపయోగిస్తారు?
జ. ఆహార పదార్థాల్లో, సబ్బుల తయారీలో, నూలువస్త్ర పరిశ్రమలో

45. మేలిరకపు మెరినో జాతి గొర్రెలను ఏ దేశంలో పెంచుతున్నారు?
జ. స్పెయిన్

46. ప్రపంచం మొత్తంలో ఇనుప ధాతువు ఉత్పత్తిలో యూరప్ ఖండంలో అవుతున్న ఉత్పత్తి?
జ. 1/4వ వంతు

47. ప్రపంచంలో పాదరసాన్ని ఉత్పత్తి చేస్తున్న ప్రధాన దేశం?
జ. ఇటలీ

48. 'కరారా' పాలరాయి ఉత్పత్తిలో అగ్ర స్థానం వహిస్తున్న దేశం?
జ. ఇటలీ

49. 'కరారా' పాలరాయి ఉపయోగం?
జ. విగ్రహాల తయారీ

50. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రూర్‌లోయ ఏ దేశంలో ఉంది?
జ. జర్మనీ

51. యూరప్‌లో ఎక్కువ పొడవైన రోడ్లు ఏ దేశంలో ఉన్నాయి?
జ. ఫ్రాన్స్

52. ప్రపంచంలోకెల్లా అత్యధిక రోడ్ల సాంద్రత ఉన్న దేశం?
జ. నెదర్లాండ్స్